క్లుప్తంగా

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం
ఎమ్మెల్యే డీఎన్నార్



ముదినేపల్లి రూరల్: నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. మండలంలోని ములకలపల్లి, ఈడేపల్లి, కొరగుంటపాలెం గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో నిర్మించిన సీసీ రోడ్లను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారించి గ్రామాల్లోని అనేక సమస్యలను పరిష్కరించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి జగనన్న తిరిగి అధికారం చేపట్టేందుకు సహకరించాలని కోరారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీలు చొప్పర్ల సునీత, రాచూరి రాధా, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సతీష్‌బాబు, సర్పంచ్‌లు కోటేశ్వరరావు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, రామకృష్ణ, సొసైటీ అధ్యక్షుడు రాంబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు విష్ణువర్ధన్, రాజేష్, బాబు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు మేలు

తోట్లవల్లూరు: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతోందని తోట్లవల్లూరు వైస్ ఎంపీపీ కళ్లం సాంబశివారెడ్డి అన్నారు. మండలంలోని చాగంటిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మాధవి ఆధ్వర్యంలో 269 మంది రోగులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ పాల్గొన్నారు.

రాపర్లలో..

రాపర్ల(పామర్రు): మండలంలోని రాపర్ల ప్రాథమిక పాఠశాల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం-2ను మంగళవారం నిర్వహించారు. కనుమూరు ప్రాథమిక వైద్యశాల అధికారులు వైద్య శిబిరాన్ని నిర్వహించి రోగులకు ఆరోగ్య పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. కనుమూరు పీహెచ్‌సీ వైద్యులు వేదాంతం వంశీ కృష్ణ, ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తొమ్మిది మందికి ఉద్యోగాలు



మొవ్వ: స్థానిక వేమూరి సుందర రామయ్య ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులు జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశం పొందినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి తెలిపారు. విజయవాడలోని ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల్లో నిర్వహించిన జాబ్ మేళాలో డి.దయాకర్, ఎం.ప్రసాద్, కే నాని, ఎన్.సుకుమార్, ఎం.రవీంద్ర, జే శ్రీ మంజునాథ్, ఎస్‌వీవీ అబ్రహామ్, డి.సిద్ధార్థ, ఎస్ అఖి ల్ ఎంపికయ్యారు. వీరిని మంగళవారం మొవ్వ కళాశాలలో జేకేసి కో-ఆర్డినేటర్ డాక్టర్ ఏవీవీ విమలేశ్వరమ్మ, జి.రమేష్ అభినందించారు.

మద్యం బాటిళ్ల పట్టివేత

తోట్లవల్లూరు: మద్యం బాటిళ్లు అక్రమంగా కలిగివున్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటన తోట్లవల్లూరులో మంగళవారం రాత్రి జరిగింది. స్థానిక కృష్ణా కరకట్టపై ఈదుపుగంటి ఆదియ్య అనే వ్యక్తి వద్ద 20 మద్యం క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకుని, అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ పి.విశ్వనాథ్ తెలిపారు.

బాల్య వివాహాలపై ఉక్కుపాదం

గుడివాడ టౌన్: బాల్య వివాహాలను పూర్తిగా రూపుమాపే వరకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ పనిచేయాల్సిందేనని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సువర్ణ అన్నారు. స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో డివిజన్ స్థాయి బాల్య వివాహాల నిషేధిత అధికారుల శిక్షణ కార్యక్రమంలో మంగళవారం ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాల అనర్థాలను తెలియజేశారు. వాటిని నిర్మూలించేందుకు ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ అధికారులైన మహిళా పోలీసులు, వీఆర్ఓలు, పోలీస్ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్స్, న్యాయవాదులు, వార్డు వలంటీర్ల సహకారంతో వీటిని పూర్తిగా నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓలు ఎ.విజయ ఫ్లారెన్స్, వెంకటలక్ష్మి, టీజీ పద్మావతి, ఎం.పద్మావతి, సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ సత్యవతి, దిశ ఎస్సై ఎ. శివాజీ, వన్‌టౌన్, టూటౌన్ సీఐలు కె. ఇంద్ర శ్రీనివాస్, ఎమ్.ఎన్. దుర్గారావు, వీఆర్ఓలు పాల్గొన్నారు.

మారుకా మచ్చల పురుగుతో జాగ్రత్త

కైకలూరు: మినుము పంటలో మారుకా మచ్చల పురుగు విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఏలూరు జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయాధికారి ఎం.ఉషాకుమారి పేర్కొన్నారు. ఏఓ ఆర్.దివ్య ఆధ్వర్యంలో గోపవరంలో మినుము పైరును మంగళవారం పరిశీలించారు. అనంతరం రైతు భరోసా కేంద్రంలో మినుము పంట రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మినుము పైరులో మారుకా మచ్చల పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే నోవాల్యురాన్ ఒక మిల్లీలీటరు లేదా ఇమమెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రాములు పిచికారీ చేయాలన్నారు. సర్పంచ్ ఉలిసి వసంతకుమారి, వీఏఏ ధర్మతేజా పాల్గొన్నారు.



నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రం



నూతనంగా నిర్మించిన సచివాలయం



నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్

ప్రగతి పథంలో పమిడిముక్కల

- నేడు సచివాలయం, రైతు భరోసా, హెల్త్ సెంటర్ల ప్రారంభం
- ఐదు సీసీ రోడ్లకు ప్రారంభోత్సవం



సుందరంగా తీర్చిదిద్దిన పీహెచ్‌సీ



నాడు-నేడులో అభివృద్ధి చేసిన ప్రాథమిక పాఠశాల

పమిడిముక్కల: మండల కేంద్రమైన పమిడిముక్కల పంచాయతీ ప్రగతిపథంలో పయనిస్తోంది. గత 57 నెలల్లో గ్రామంలో రూ.42.82 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి పనులు జరిగాయి. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా గ్రామంలో మౌలిక వసతులు కల్పించారు. గత 40 సంవత్సరాలుగా లేని అభివృద్ధి 57 నెలల్లోనే ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ కృషితో సాకారమైంది. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామమంతా పర్యటించి సమస్యలు తెలుసుకుని ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. దీంతో పమిడిముక్కల పంచాయతీకి మహర్దశ పట్టింది.

అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు

గ్రామంలో రూ.43.06 లక్షల వ్యయంతో సచివాలయం, రూ.25.01 లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రం, రూ.20.08 లక్షల వ్యయంతో హెల్త్ సెంటర్ల నిర్మించారు. గడప గడపకు నిధులు రూ.20 లక్షలతో నాలుగు సీసీ రోడ్లు, ఎంపీ నిధులు రూ.5 లక్షలతో ఇందిరమ్మ కాలనీలో సీసీ రోడ్డు నిర్మించారు. వీటిని బుధవారం ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ప్రారంభించనున్నారు. పమిడిముక్కల-కృష్ణాపురం ఆర్అండ్‌బీ రహదారిని రూ.4 కోట్లతో అభివృద్ధి చేశారు. నాడు-నేడు కింద పీహెచ్‌సీని, మూడు ప్రాథమిక పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దారు. డీబీటీ కింద రూ.29.53 కోట్లతో జగనన్న అమ్మఒడి కింద 391 మందికి, జగనన్న విద్యాదీవెన కింద 168 మందికి, జగనన్న వసతిదీవెన కింద 275 మందికి, వైఎస్సార్ రైతు భరోసా కింద 376 మందికి, ఉచిత పంటల బీమా కింద 144 మందికి, సున్నావడ్డీ కింద 205 మందికి, రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కింద 156 మందికి, పెన్షన్ కానుక కింద 756, వైఎస్సార్ చేయూత 312, వైఎస్సార్ ఆసరా 1,000 మంది, వైఎస్సార్ సున్నావడ్డీ 1,114 మందికి, కాపునేస్తం కింద 43, ఈబీసీ నేస్తం 42, కల్యాణమస్తు ముగ్గురికి, ఆరోగ్య శ్రీ 183 మందికి, ఆరోగ్య ఆసరా కింద 116, వైఎస్సార్ బీమా 11 మందికి, వాహనమిత్ర 36 మందికి, జగనన్న చేదోడు 35, జగనన్న తోడు 103 మందికి, తెల్లకార్డుదారులకు కోవిడ్ సాయం 1,225 మందికి కలిపి మొత్తం 6,697 మందికి ప్రత్యక్ష నగదు బదిలీ చేశారు.



నాన్ డీబీటీ కింద..

నాన్ డీబీటీ కింద రూ.13.08 కోట్లతో 236 మందికి ఇళ్ల పట్టాలు, జగనన్న విద్యా కానుక కింద 259 మందికి, 29 మందికి బైజూస్ ట్యాబ్‌ల పంపిణీ, జగనన్న తోడు రుణాలు 231 మందికి, జగనన్న గోరుముద్ద 251 మందికి, వైఎస్సార్ సంపూర్ణ పోషణ 253 మందికి, ఇంటింటికీ రేషన్ 1,397 మందికి కలిపి మొత్తం 2,656 మందికి పరోక్ష ప్రయోజనాలు అందజేశారు. గ్రామంలో గతంలో ఎన్నడూ లేనంతగా సంక్షేమం, అభివృద్ధి పనులు చేపట్టిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

పమిడిముక్కల అభివృద్ధికి కృషి

మేజర్ గ్రామమైన పమిడిముక్కల అభివృద్ధికి కృషి చేస్తాను. జగనన్న కాలనీలు మూడింట్లో రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. అంతర్గత రోడ్ల అభివృద్ధికి, ఎన్‌టీఆర్ కాలనీలో డ్రెయినేజీ సమస్య పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నాం. కుల, మత, పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నాం.



– కైలే అనిల్‌కుమార్, ఎమ్మెల్యే, పామర్రు

గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి

పమిడిముక్కల పంచాయతీలో గతంలో ఎన్నడూ లేనంతగా అభివృద్ధి జరిగింది. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇప్పించారు. అంతర్గత రోడ్లను అభివృద్ధి చేశారు. హైస్కూల్లో జూనియర్ కాలేజీ ఏర్పాటుకు కృషి చేశారు. జగనన్న కాలనీల్లో విద్యుత్, రోడ్లు, తాగునీటి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నారు.



– గుర్విందపల్లి వంశీ, ఎంపీటీసీ సభ్యుడు

డాక్టర్ కామరాజుకు అవార్డు



గుడ్లవల్లేరు: శేషాద్రిరావుకు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీలో ఈసీఈ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎం.కామరాజుకు ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్ ఫర్ మెడికల్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ వారు నేషనల్ లెవల్ అకడమిక్ టైటాన్ అచీవ్‌మెంట్ అవార్డును అందించారు. ఈ విషయాన్ని ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్ మంగళవారం విలేకరులకు తెలిపారు. బోధన, పరిశోధనా రంగంలో నిరంతర కృషి చేస్తూ విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను రగిలించి నూతన ఆవిష్కరణలతో ప్రయోగాత్మకంగా కొత్త పుంతలు తొక్కిస్తున్న డాక్టర్ కామరాజుకు హైదరాబాదు సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్‌లో ఏఐఎంఈఆర్ సొసైటీ అధ్యక్షుడు డి.సాయి సతీష్, పద్మశ్రీ డాక్టర్ మంజుల అనగాని ఈ అవార్డును అందించారన్నారు. అవార్డు గ్రహీతను కాలేజీ చైర్మన్ డాక్టర్ వల్లూరుపల్లి నాగేశ్వరరావు, కార్యదర్శి సత్యనారాయణ తదితరులు అభినందించారు.

శివరాత్రికి సర్వం సిద్ధం

కలిదిండి: దక్షిణ కాశీగా పేరుగడించిన కలిదిండి పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామి ఆలయం మహాశివరాత్రి మహోత్సవాలకు ముస్తాబైంది. రెండు లక్షల మందికి పైగా తరలివచ్చే భక్తజనం కోసం అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. ఆలయం వద్ద భక్తులకు నీడ కోసం చలువ పందిళ్లు, షామియానాలు, తొక్కిసలాట లేకుండా క్యూలైన్లను ఏర్పాటు చేశారు.

నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం

కలిదిండి మండలం పంచాయితీ శివారు భోగేశ్వర లంకలో కొలువైయున్న పార్వతీ సమేతా పాతాళ భోగేశ్వరస్వామి శివరాత్రి మహోత్సవాలు బుధవారం నుంచి ప్రారంభమవుతాయని ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు.

మహిళలకు ఆటల పోటీలు

గుడివాడ టౌన్: గుడివాడ వాసవీక్లబ్ విదర్భపురి ఆధ్వర్యంలో మంగళవారం మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఆర్యవైశ్య సంఘానికి చెందిన మహిళలు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో ఈ వేడుకలు నిర్వహించారు. మహిళలకు ఆటలు, డ్యాన్స్, క్విజ్, గ్రూప్ డ్యాన్స్ తదితర పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ చీదెళ్ల లక్ష్మి, పోస్ట్ ప్రెసిడెంట్ తాతా రజినీ కుమారి, పరిశె వాణిశ్రీ, నూకల లక్ష్మి శివజ్యోతి, జ్యోతి, పద్మలత, గిరిజాదేవి, మధులత, లక్ష్మి సురేఖ, లక్ష్మి, సుజాత పాల్గొన్నారు.

ప్రజల చెంతకే జగన్ పాలన

ఎమ్మెల్యే కొడాలి నాని

గుడ్లవల్లేరు: ప్రజల చెంతకే ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన తీసుకొచ్చారని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. కౌతవరంలో ప్రభుత్వ నిధులు రూ.61.80 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకే నూతన భవనాలు ఆయన మంగళవారం ప్రారంభించారు. ర్యాలీగా వచ్చిన ఆయనపై గ్రామస్తులు పూల వర్షం కురిపించారు. గుడ్లవల్లేరుకు చెందిన సాతులూరి అవినాష్ అనే యువకుడికి రూ.3 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కొడాలి అందించారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, కొండలమ్మ ఆలయ మాజీ చైర్మన్లు తాళ్లూరి మాధవ్, కనుమూరి రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ శాయన రవి, పీఏసీఎస్ అధ్యక్షుడు వడ్లమూడి చిన్ని, కేడీసీసీ జిల్లా డైరెక్టర్ పడమటి సుజాత, వైఎస్సార్ సీపీ మండల బూత్ కమిటీల కన్వీనర్ కోటప్రోలు నాగు, నాయకులు పొలడుగు రాంప్రసాద్, బాడిగ నాని, గిరి బాబాయ్, సోమేశ్వరరావు, గోపి, కుమార్‌రెడ్డి, శేషు, బాబూరావు, హరి పాల్గొన్నారు.



సచివాలయ శిలా ఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొడాలి నాని

పోలింగ్ బూత్‌లను సిద్ధం చేసుకోవాలి

పామర్రు: రానున్న ఎన్నికల దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసుకోవాలని పామర్రు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీదేవి పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఐదు మండలాల ఎన్నికల అధికారులు, సిబ్బందితో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలోని 236 పోలింగ్ బూత్‌ల వద్ద అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల ప్రక్రియ దగ్గర పడుతుండటంతో బీఎల్ఓలు తమ పరిధిలో ఓటర్ల చేర్పులు, మార్పులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఓటర్ల తొలగింపు ప్రక్రియను జాగ్రత్తలు వహించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక రాజకీయ నాయకులను కలుపుకుని వారి సలహాలు, సూచనలు తీసుకుని తగు విధంగా నడచుకోవాలన్నారు. అనంతరం ఎన్నికల ప్రత్యేక అధికారులతో సమావేశమై ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై వారితో చర్చించారు. కార్యక్రమంలో పామర్రు తహసీల్దార్ శ్రీ పల్లవి, డీటీ నాగ మల్లేశ్వరరావు, ఎన్నికల టీడీ జగన్‌మోహన్‌రావు, సిబ్బంది రాము పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో శ్రీదేవి

ఓటమి భయంతోనే మైనార్టీలపై ఎదురు దాడి

గుడివాడ టౌన్: పట్టణానికి చెందిన మైనార్టీ నాయకులంతా ఏకం కావడం ఓర్వలేక గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము అనుచరులు ముస్లింలపై అబద్ధపు ఆరోపణలు చేస్తున్నారని ముస్లిం మైనార్టీ నాయకులు పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మంగళవారం విలేకరులతో నాయకులు మాట్లాడారు. ఇప్పటికే పట్టణంలోని మైనార్టీలు, నాయకులు అధిక శాతం వైఎస్సార్ సీపీలో ఉండటం స్థానిక 10, 11, 12 వార్డుల్లో ముస్లింలను ప్రభావితం చేయకలిగిన నాయకులు మహ్మద్ ఖాసీం(ఆబూ) వైఎస్సార్ సీపీలో చేరడంతో టీడీపీ నాయకుల్లో వణుకు ప్రారంభమైందన్నారు. 14 సంవత్సరాలు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి గుడివాడ ముస్లిం మైనార్టీలకు ఏం మేలు చేశారనేది టీడీపీ నాయకులు చెప్పాలన్నారు. స్థానిక గుల్జార్‌చౌక్ మజీద్ ఆవరణలో షాపులు కడితే అవి ముస్లింలకు అందకుండా కోర్టుకు వేసింది టీడీపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. నూతనంగా పార్టీలో చేరిన ఆబూ అమ్మాయిల బ్రోకర్ అని అనడం విచిత్రంగా ఉందన్నారు. ఆబూ ఎంటెక్ గోల్డ్ మెడలిస్ట్ అని పేర్కొన్నారు. అతను బ్రోకర్‌గా పనిచేస్తే ఇప్పటి వరకు మీ పార్టీలోనే ఉన్నారుకదా? వారిని మీరు అనుభవించారా అని ప్రశ్నించారు? ఇక్కడ సామాన్య జీవితం జీవించిన వెనిగండ్ల రాము అమెరికా వెళ్లి వేల కోట్లు ఎలా సంపాదించారో చెప్పాలన్నారు? అక్కడ ఆయన బ్రోకర్ పనులే చేశారా? అని అన్నారు. కొడాలి నానీని మీ దగ్గర పనిచేసే కుక్కలతో వాడు, వీడు అనిపించడం సరికాదని, విమర్శించిన వారిలో ఏ ఒక్కరూ కొడాలి నానీ కాలిగోటికి సరిపోరన్నారు. గుడివాడలో కొడాలి నానీని గెలిపించి తమ సత్తా ఏంటో చూపిస్తామన్నారు. వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, ఉపాధ్యక్షుడు అలీబేగ్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సర్దార్‌బేగ్, సంచార జాతుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్, గుల్జార్‌చౌక్ మజీద్ కమిటీ అధ్యక్షుడు రజక్ బాషా, ముస్లిం మైనార్టీ నాయకులు కాజాబేగ్, బాజీ షరీఫ్, ఖాదర్‌బేగ్, మహ్మద్ జబ్రిద్దీన్, గాంధి, రిజ్వాన్‌బేగ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మండవల్లి: మండలంలోని లోకుమూడి గరువు వికాస్ డిగ్రీ కళాశాలలో ఐక్య వేదిక మండల శాఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహణపై మంగళవా రం ప్రిన్సిపాల్ టి.వెంకటేశ్వరరావు అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ ఎస్ భాస్కరరావు మాట్లాడుతూ గ్రామాల్లో సంవత్సరానికి నాలుగు సార్లు జనవరి 2, ఏప్రిల్ 14, జూలై 1, అక్టోబర్ 3 తేదీల్లో నిర్వహించనున్న గ్రామ సభల్లో ఓటు హక్కు కలిగిన విద్యార్థులు పాల్గొని, గ్రామాభివృద్ధికి అవసరమైన నిర్ణయాలు తీసుకోవడంలో కీలకపాత్ర వహించాలని పేర్కొన్నారు.

కరాటే చాంపియన్ షిప్‌లో విద్యార్థుల ప్రతిభ



పామర్రు: నేషనల్ కరాటే చాంపియన్ షిప్-2024లో జరిగిన పోటీల్లో ఏఎస్ఎం విద్యార్థులు ప్రతిభ కనబర్చి విజేతలయ్యారని ప్రిన్సిపాల్ ఏ పూర్ణచంద్రారెడ్డి పేర్కొన్నారు. స్థానిక యలమర్రు రోడ్డులోని ఏఎస్ఎం హైస్కూల్లో విజేతలను మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీన చిలకలూరిపేటలో నిర్వహించిన నేషన్ కరాటే పోటీల్లో విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబర్చారన్నారు. వీ హరిషత్, కె దుండీ ప్రతాప్, పీ నిషాంత్ ప్రథమ స్థానంలో నిలిచి బంగారు ట్రోఫీని ప్రశంసాపత్రాన్ని సాధించారని తెలిపారు. ద్వితీయ స్థానంలో ముగ్గురు, తృతీయ స్థానంలో నలుగురు విద్యార్థులు నిలిచారన్నారు.

ఆస్పత్రికి వెళ్లి పింఛన్ అందజేత

గుడివాడ టౌన్: అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గంధం రాంబాబుకు మంగళవారం వలంటీరు పింఛన్ పంపిణీ చేశారు. స్థానిక 21వ వార్డుకు చెందిన రాంబాబు వికలాంగ పెన్షన్ పొందుతున్నారు. అనారోగ్యంతో విజయవాడలో వైద్య చికిత్సలు పొందుతున్న నేపథ్యంలో వార్డు వలంటీరు శిరీష ఆసుపత్రికి వెళ్లి పెన్షన్ అందజేశారు. స్థానిక 16వ వార్డుకు చెందిన డి. వేణుగోపాలరావు గుండె ఆపరేషన్ చేయించుకుని విజయవాడలో విశ్రాంతి తీసుకుంటున్న నేపథ్యంలో వార్డు వలంటీరు ఆశాజ్యోతి వేణుగోపాలరావు బంధువుల ఇంటికి వెళ్లి పెన్షన్ బట్వాడా చేశారు.

కొల్లేరు గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు

కైకలూరు: కొల్లేరు గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. పెంచికలమర్రులో రూ.68.60 లక్షల జలజీవన్ మిషన్ నిధులతో నిర్మించనున్న రక్షిత తాగునీటి సరఫరా పథకానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. అనంతరం వడ్లకూటితిప్ప, పెంచికలమర్రు గ్రామాల ప్రజలకు భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు, డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకులు ముంగర నరసింహరావు, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచ్ జయమంగళ కాసులు, ఏఎంసీ డైరెక్టర్ కొండలరావు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

కైకలూరు పంచాయతీ పరిధిలో నిర్మించిన రెండు సీసీ రోడ్లను ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రారంభించారు. అనంతరం వివిధ వార్డుల్లో 11 సీసీ రోడ్లుకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమాల్లో సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, పీఏసీఎస్ అధ్యక్షుడు పంజా రామారావు, మాజీ ఏఎంసీ చైర్మన్ దండే పుష్పలత, సాయి, రఫాయిల్, శివాజీ, లాజర్ పాల్గొన్నారు.

ఐదో రోజుకు చేరిన 'గుడ్ మార్నింగ్ కైకలూరు'

కైకలూరు: అందరినీ పలకరిస్తూ.. సమస్యలు ఆలకిస్తూ ఐదో రోజు గుడ్ మార్నింగ్ కైకలూరు కార్యక్రమాన్ని మంగళవారం ఎన్జీఓ కాలనీ, 15, 16 వార్డుల్లో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) కొనసాగించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే వాటిని పరిష్కరించారు. ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు. రానున్న ఎన్నికల్లో అఖండ మెజారిటీతో వైఎస్సార్ సీపీకి విజయం చేకూర్చాలని ఆయన ప్రజలను కోరారు. ఎంపీపీ అడవి కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, మైనార్టీ నాయకులు అబ్దుల్ హమీద్, షేక్ రఫీ, కైకలూరు ఏఎంసీ వైస్ చైర్మన్ ఉచ్చుల రాజు, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ నాయకులు గోట్రూ పాట్రిక్‌పాల్, ఎంపీటీసీ సభ్యుడు కొండయ్య, నాయకులు లాజరు, ఫిర్దోస్‌ఖాన్, సమయం అంజి, గాలిబ్‌బాబు, ఏసుకుమార్ పాల్గొన్నారు.



పెంచికలమర్రులో రక్షిత నీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం

గుడివాడ టౌన్: శ్రమను గుర్తించి ప్రతిఫలాన్నిచ్చే నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుడివాడ మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్) అనుబంధ సంస్థ అధ్యక్షుడు గుళ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. యూనియన్ కార్యాలయంలో సీఎం జగన్ మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే కొడాలి నాని చిత్రపటాలకు మంగళవారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలుపుకుంటూ కార్మికుల వేతనం రూ.15 వేల నుంచి రూ. 5 వేలు పెంచారని, వైద్య ఖర్చుల కోసం రూ. 1000, మొత్తం రూ. 21 వేలు కార్మికుల జీతాలను పెంచారన్నారు. ఇందుకు సంబంధించి జీఓ 36 విడుదల చేయడం అభినందనీయమన్నారు. మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు జగన్‌మోహన్‌రెడ్డికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు ముత్యాల రాజేష్, వంపుగడ్డ ఆనంద్, రౌతు కేశవర్ధన్, వద్దాది శ్రీను, భవానీశంకర్, రవి పాల్గొన్నారు.



క్షీరాభిషేకం చేస్తున్న మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు

ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు

గుడివాడరూరల్: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్‌శాఖ అన్ని చర్యలు చేపడుతుందని టూటౌన్ సీఐ ఎంవీ దుర్గారావు పేర్కొన్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బంటుమిల్లిరోడ్, గుడ్‌మన్‌పేట, కోతిబొమ్మ సెంటర్, శ్లాడర్‌పేట, సత్యనారాయనపురం, మందపాడు, అరవపేట, పెద ఎరుకపాడు, రైలుపేట, ఏజీకే సెంటర్, బాపయ్యచౌక్, బస్టాండ్ సెంటర్‌లో కేంద్ర బలగాలతో ప్రజలకు అవగాహన కల్పించేందుకు కవాతును మంగళవారం నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకునేలా పోలీస్‌శాఖ అన్ని రకాల చర్యలు చేపడుతోందన్నారు. సమస్యాత్మక గ్రామాలు, వార్డుల్లో కేంద్ర బలగాలు కవాతు నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించామన్నారు. ఎస్ఐ నాగరాజు పాల్గొన్నారు.

కైకలూరులో పోలీసు కవాతు

కైకలూరు: ఎన్నికల నేపథ్యంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో కైకలూరులో పోలీసు కవాతు మంగళవారం నిర్వహించారు. పట్టణ సీఐ ఆకుల రఘు నిర్వహణలో ఆటపాక నుంచి ఏలూరు రోడ్డు వరకు 40 మంది సీఆర్‌పీఎఫ్ జవాన్లతో పాటు కైకలూరు టౌన్ ఎస్సై రాజు, సిబ్బంది కవాతులో పాల్గొన్నారు. సీఐ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు.